## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం



Save Farmers

JANASAMUDRAM.COM




సంపుటి:03 | సంచిక:307 | ఆదివారం, జూన్ 8, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పార్టీ, ప్రభుత్వానికి

## చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం

- రాష్ట్రాభివృద్ధిలో ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించామని వెల్లడి.
- అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచన.
- పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నామని, బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుందని హామీ.
- పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటానని స్పష్టం.
- మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలని, ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశం.

2లో



### రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్

## విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

2లో



## జనగణన ఆలస్యం

### కేంద్రం పన్నుతున్న దుష్ట పన్నాగమే: స్టాలిన్

కేంద్ర ప్రభుత్వం అన్ని లెక్కలు వేసుకొని కావాలనే జనగణన, నియోజకవర్గాల పునర్విభజనను ఆలస్యం చేస్తోందని తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శించారు.



2లో

## జగన్ మాటలు..

### దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది: యనమల



2లో

## ఐసీయూలో రోగిపై అత్యాచారం..

రాజస్థాన్‌లోని ఓ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ మహిళపై నర్సింగ్ సిబ్బంది ఒకరు అత్యాచారానికి పాల్పడ్డాడు.



2లో

## కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్



2లో..

## నాయకులపై విచారణ తర్వాతే

### తెదేపాలో చేరికలు: పల్లా శ్రీనివాసరావు

పార్టీలో చేరికలపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచనలు చేశారు.



2లో

## ఏపీ సెక్రటేరియట్‌లో ఉద్యోగాల పేరుతో

# రూ.53 లక్షలు టోకరా..





ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.

నిందితుల అరెస్టు

2లో

# సంపాదకీయం

## ఎన్నికల్లో రిగ్గింగ్ చేయడమెలా

పార్లమెంటులో (3 ఫిబ్రవరి 2025న) నా ఉపన్యాసంలోను, అనంతరం విలేఖర్ల సమావేశంలోను గత ఏడాది నవంబర్‌లో మహారాష్ట్ర విధానసభ ఎన్నికలను నిర్వహించిన తీరు తెన్నుల పట్ల ఆందోళన వ్యక్తం చేశాను. మన దేశంలో ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ జరిగినా వాటి సక్రమ, నిష్పాక్షిక నిర్వహణను ప్రతిసారీ కానప్పటికీ అనేకసార్లు శంకించాను. చిన్నతరహా మోసం గురించి నేను మాట్లాడడం లేదుబీ మన జాతీయ సంస్థలను కైవసం చేసుకోవడంతో సహా సంభవిస్తున్న భారీ వంచనపై నా వ్యాకులతను వ్యక్తం చేస్తున్నాను. ఏమిటా వంచన? ఎన్నికల ఫలితాలను కుతంత్రంతో అనుకూలంగా మార్చుకోవడమే ఆ మోసం. అవును, మన ఎన్నికలలో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరుగుతోంది. అంతకు ముందు కొన్ని ఎన్నికల ఫలితాలు విద్దూరంగా ఉన్నా 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల ఫలితాలు అసాధారణంగా ఉన్నాయి. ఆ అనూహ్య ఫలితాలు నన్నూ, మరెందరినో దిగ్భ్రాంతి పరిచాయి. విజయంపై ఆశోపహతులయినవారు తెంపరితనంతో భారీ రిగ్గింగ్‌కు పాల్పడి సాధించిన ఫలితాలవి. ఆ వంచనను కప్పిపుచ్చేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ దాచిన వాస్తవాలు అన్నీ ఎలాంటి అనధికారిక మూలాధారాల ఆలంబనతో పనిలేకుండా అధికారిక గణాంకాల నుంచే బహిర్గతమయ్యాయి. అంచెలంచెలుగా ఆ అక్రమానికి పాల్పడేందుకు అనుసరించిన వ్యూహాలు, పద్ధతులు, ప్రక్రియలూ వెల్లడయ్యాయి. ఆ ఎన్నికల అక్రమం ఎలా మొదలై, ఎలా పరిపూర్తి అయిందో విపులంగా చూద్దాం. ప్రథమ పర్వం%-% ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించే అధికారులను నియమించే ప్యానెల్‌ను మార్చివేయడం: ఎన్నికల కమిషనర్లను ప్రధానమంత్రి, హోం మంత్రి 2:1 మెజారిటీతో ఫలప్రదంగా ఎంపిక చేయడాన్ని 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం సుసాధ్యం చేసింది. ఆ నియమకాలపై నిర్ణయం తీసుకునే త్రిసభ్య ప్యానెల్‌లో మూడో సభ్యుడు అయిన ప్రతిపక్ష నాయకుడి సూచన ప్రతిసారీ మెజారిటీ ఓట్లతో తిరస్కృతమవుతుంది.ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి స్థానం కల్పించిన నిర్ణయం న్యాయబద్ధమైనది కాదు. నైతిక సమంజసత్వం లోపించిన నిర్ణయమది.

రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంలో తటస్థ మధ్యవర్తిని తొలగించేందుకు ఉన్నత పదవులలో ఉన్నవారు సంబంధిత నియామకాల చట్టాన్ని మార్చేందుకు పనిగట్టుకుని ఎందుకు ప్రయత్నించారు? ద్వితీయ పర్వం%-% నకిలీ ఓటర్లతో ఓటర్ల జాబితాను విస్తరించడం: 2019 విధానసభ ఎన్నికలలో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య (ఎన్నికల సంఘం డేటా ప్రకారం) 8.98 కోట్లు. ఐదు సంవత్సరాల అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికలకు ఆ ఓటర్ల సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది. అయితే కేవలం ఐదు నెలల తరువాత నవంబర్ 2024 విధానసభ ఎన్నికల నాటికి ఆ ఓటర్ల సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదు సంవత్సరాల పాటు అతి నెమ్మదిగా 31 లక్షలు పెరిగిన ఆ ఓటర్ల సంఖ్య కేవలం ఐదు నెలల్లో, అవును ఐదు నెలల్లోనే 41 లక్షలకు ఉరుకులు పరుగులు తీసింది! ఇదొక ఆశ్చర్యకరమైన పెరుగుదల. ఇదెంత అపురూపమైన విషయమంటే నమోదైన మొత్తం ఓటర్లు 9.70 కోట్ల మంది కాగా ప్రభుత్వ సొంత అంచనాల ప్రకారమే మహారాష్ట్రలోని మొత్తం వయోజనులు 9.54 కోట్ల మంది మాత్రమే! తృతీయ పర్వం%-% జాబితాలో పెరిగిన ఓటర్ల సంఖ్య కంటే పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య ఎక్కువ కావడం: ఓటుహక్కు వినియోగించుకున్నవారికి, పరిశీలకులకు నవంబర్ 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల పోలింగ్ యథాప్రకారం మామూలుగానే కన్పించింది. ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఎప్పుడూ సంభవించినట్టుగానే ఆ దినం మహారాష్ట్రలో ఎల్లెడలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రాలలోకి ప్రవేశించిన వారిని ఓటు వేసేంతవరకు అక్కడే ఉండిపోవడానికి అనుమతించారు.అయితే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కొండవీడు చాంతాడులా బారులు తీరినట్లు గానీ, పెద్ద సంఖ్యలో గుమిగూడినట్లుగానీ పత్రికలు, ప్రసార సాధనాలు వెల్లడించనేలేదు. అయితే ఎన్నికల సంఘం భోగట్టా ప్రకారం ఓటు వేసేందుకు ఓటర్లు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి 58.22 శాతం మంది తమ ప్రజాస్వామ్య హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ వ్యవధి ముగిసిపోయినప్పటికీ ఓటు వేసేందుకు మరింత మంది పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు.

మొత్తం ఓటర్లలో 66.05 శాతం మంది ఓటు వేశారని ఎన్నికల సంఘం ఆ మరుసటి ఉదయం వెల్లడించింది. పోలింగ్ వేళలు ముగిసిన తరువాత కూడా 7.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపింది. 7.83 శాతం పెరుగుదల 76 లక్షల ఓటర్లకు సమానం. మహారాష్ట్ర విధాన సభ ఎన్నికలలో అంతకు మునుపు ఎన్నడూ లేని విధంగా నవంబర్ 2024లో చాలా మంది నమోదిత ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ గడువు ముగిసే సమయానికి, ఆ తరువాత ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్ల సంఖ్య మధ్య తేడా 2009లో %-%0.50 శాతంబీ 2014లో 1.08 శాతంబీ 2019లో 0.54 శాతం కాగా 2024లో ఈ తేడా 7.83 శాతంగా ఉన్నది. చతుర్థ పర్వం%-% బోగస్ ఓటింగ్‌తో బీజేపికి సంఖ్యాధిక్యత: ఇంకా అనేక అవకతవకలు ఉన్నాయి. మహారాష్ట్రలో లక్ష పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే కేవలం 85 నియోజకవర్గాలలోని 12,000 పోలింగ్ బూత్‌లలో మాత్రమే అదనంగా పోలింగ్ జరిగింది. గత లోక్‌సభ ఎన్నికలలో ఈ 85 నియోజకవర్గాలలోనే భారతీయ జనతా పార్టీ పరిస్థితి సజావుగా లేదు. ఈ మేరకు ఈ 12 వేల పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌లోను సాయంత్రం 5 గంటల తరువాత సగటున 600మందికి పైగా ఓటర్లు ఓటు వేశారు. ప్రతి ఓటరు ఓటు వేసేందుకు 1 నిమిషం సమయం అవసరమవుతుందనుకుంటే పోలింగ్ విధిగా పది గంటల పాటు కొనసాగవలసి ఉంటుంది. ఇలా ఎప్పుడూ జరగలేదు గనక ఈ పరిస్థితి ఒక ప్రశ్నకు తావిస్తున్నది. అదనపు ఓట్లు వేయడం ఎలా జరిగింది? ఈ 85 సీట్లలో అత్యధిక స్థానాలను ఎన్డీఏ కూటమి గెలుచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎన్నికల సంఘం పేర్కొంది. యువజనులు ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నందునే పోలింగ్ శాతం పెరిగిందని, ఇదొక సానుకూల పరిణామమని వ్యాఖ్యానించింది. కావచ్చు. అయితే ఈ సానుకూల పరిణామం కేవలం 12,000 పోలింగ్ కేంద్రాలకే పరిమితమయింది. మిగతా 88,000 కేంద్రాలలో ఇది సంభవించలేదు. ఈ సానుకూల పరిణామానికి ఒక నిదర్శనాధ్యయనం (కేస్ స్టడీ) కమ్థీ నియోజకవర్గాన్ని తీసుకుందాం.

2024 లోక్‌సభ ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 1.36 లక్షల ఓట్లు రాగా బీజేపీకి 1.19 లక్షల ఓట్లు లభించాయి. 2024 విధానసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు 1.34 లక్షల ఓట్లు లభించాయి. లోక్‌సభ ఎన్నికలలో ఎన్ని ఓట్లువచ్చాయో విధానసభ ఎన్నికలలో ఇంచుమించు అదే సంఖ్యలో ఓట్లు లభించాయి. బీజేపీ సాధించిన ఓట్ల సంఖ్య 1.75 లక్షలు. లోక్‌సభ ఎన్నికలలో కంటే 56,000 ఓట్లు అధికంగా వచ్చాయి.

# జనగణన ఆలస్యం

## కేంద్రం పన్నుతున్న దుష్ట పన్నాగమే: స్టాలిన్

మొదటిపేజీ తరువాయి

దేశంలో జనాభా లెక్కింపు 2027 మార్చి 1 నుంచి జరగనుందని కేంద్ర అధికార వర్గాలు ఇటీవల వెల్లడించాయి. దీంతోపాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. ఈవిషయంపై తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని లెక్కలు వేసుకొని కావాలనే జనగణన, నియోజకవర్గాల పునర్విభజనను ఆలస్యం చేస్తోందని ధ్వజమెత్తారు. జనగణన ఆలస్యం దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పన్నుతున్న దుష్టపన్నాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల హక్కులను నిర్వీర్యం చేస్తోందని స్టాలిన్ విమర్శించారు. జనగణన ఆలస్యం అప్పటికప్పుడు తీసుకొన్న నిర్ణయం కాదని.. నియోజకవర్గాల పునర్విభజన ప్రణాళిక యాదృచ్ఛికం కాదని వ్యాఖ్యానించారు.

పునర్విభజన వల్ల ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య కొనసాగినా.. 848కి పెంచినా జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందని పునరుద్ఘాటించారు. ఇది తమిళనాడుకు మాత్రమే కాకుండా దక్షిణాది రాష్ట్రాలకు ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాల డిమాండ్లను పరిష్కరిస్తామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించినప్పటికీ అవి అస్పష్టమైన వ్యాఖ్యలుగానే మిగిలిపోయాయని స్టాలిన్ అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని అక్కడి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ అది కేంద్ర పాలిత ప్రాంతంగానే మిగిలిపోయిందని అన్నారు. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, రాష్ట్ర హోదా విషయంలో సుప్రీంలో హామీలు ఇచ్చినా ఏమీ లాభం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

**జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆటంకం రానీయను**

కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను చేపడితే దేశంలో ప్రజాస్వామ్య శక్తి బలహీనం అవుతుందని స్టాలిన్ హెచ్చరించారు. దీనివల్ల భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాలకు ముప్పు వచ్చే అవకాశం ఉందన్నారు. అన్నాడీఎంకే వంటి పార్టీల ద్రోహులు తమ రాజకీయ మనుగడ కోసం భాజపా ముందు మోకరిల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వారు ఎన్ని కుట్రలు పన్నుతున్నప్పటికీ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రజలు రాష్ట్ర పురోగతిని అడ్డుకోవడాన్ని ఎప్పటికీ ఉపేక్షించరని అన్నారు.

సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపైనా స్పష్టత లేకుండా పోయింది. 16 ఏళ్ల తర్వాత తొలిసారి 2027 మార్చి 1న జనాభా గణన నిర్వహించనున్నట్లు ఇటీవల కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి.

# జగన్ మాటలు..

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది: యనమల

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ప్రజాస్వామ్యంలో నియంత పాత్ర పోషించి, గత ప్రభుత్వంలో పాలనను జగన్ పూర్తిగా దెబ్బతీశాడని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. జగన్ వైఫల్యాలంటూ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ఇలా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని దుయ్యబట్టారు. విమర్శించడం ప్రతిపక్ష నాయకుల హక్కు అన్నారు. కానీ వాస్తవికత లేని విమర్శలను నాయకుల కంటే ప్రజలు బాగా గ్రహిస్తారని వివరించారు.

## ఏపీ సెక్రటేరియట్‌లో ఉద్యోగాల పేరుతో

# రూ.53 లక్షలు టోకరా..

మొదటిపేజీ తరువాయి

విజయనగరం రింగ్‌రోడ్డు: ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సృష్టించి నిందితులు రూ.53 లక్షలు కాజేశారు. ఈ మేరకు నలుగురుని ఒకటో పట్టణం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం మీడియాకు వెల్లడించారు.

జిల్లా కేంద్రంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన నిందితుడు కె.సాయి వెంకట్ సుజిత్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదంచాలని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. దానిని చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజీత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సెక్రటేరియట్‌లో పలు ప్రభుత్వ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు వేయిస్తామని చెప్పి వారి నుంచి రూ.53 లక్షలు తీసుకొని మోసం చేశాడు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి వారికి అందించారు. ఏడుగురు బాధితులను విజయవాడ తీసుకొచ్చి నెల రోజుల పాటు అక్కడే ఉంచారు. తొందర్లోనే మీకు సమచారం ఇస్తామని చెప్పి వారిని వెళ్లిపొమ్మన్నారు. ఎంతకీ ఎలాంటి సమాచారం రాకపోవడంతో బాధితుల్లో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్.వినోద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఐదుగురు ఏపీ వాసులు, నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు అయిందనే విషయం తెలిసిన వెంటనే నిందితులు పరారయ్యారు.


ఇలా పట్టుబడ్డారు..

ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు మిగతా నిందితులు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటువేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నేరం చేసినట్లు అంగీకరించారు. హైదరాబాద్‌లో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తయారు చేసినట్లు విచారణలో తేలింది. పరారీలో ఉన్న మిగిలిన నిందితులనూ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు సుజిత్ కోలుకోగానే అరెస్ట్ చేస్తామన్నారు. కేసు ఛేదించినందుకు సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రసన్నకుమార్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# నాయకులపై విచారణ తర్వాతే

## తెదేపాలో చేరికలు: పల్లా శ్రీనివాసరావు

మొదటిపేజీ తరువాయి



అమరావతి: పార్టీలో చేరికలపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం ఇతరులను చేర్చుకునే ముందు తప్పనిసరిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలపాలన్నారు. పార్టీలోకి వస్తామనే వారిపై పూర్తిగా విచారణ చేశాకే ఆహ్వానించాలని చెప్పారు. వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అంతా ఈ విషయం గమనించాలని సూచించారు. ఈమేరకు పల్లా శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు.

# పార్టీ, ప్రభుత్వానికి

## చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం

మొదటిపేజీ తరువాయి

ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

అమరావతి: రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. "పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. ప్రజలు అన్నీ గమనిస్తారు.. జాగ్రత్తగా ఉండాలి

గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం" చంద్రబాబు తెలిపారు.

ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.

## రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్

# విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ సంస్థ మద్దతులో నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. ఏపీ నుంచి 500 ఏఐ స్టార్టప్‌లు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యం నుంచి పరిశోధన, ఆవిష్కరణ వరకు ఏపీ పునాది వేస్తోందని చంద్రబాబు వివరించారు.

# ఐసీయూలో రోగిపై అత్యాచారం..

మొదటిపేజీ తరువాయి

రాజస్థాన్ లో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ మహిళపై అక్కడి నర్సింగ్ స్టాఫ్ అత్యాచారానికి పాల్పడ్డాడు. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీలో ఓ మహిళ (32) ఐసీయూలో చికిత్స పొందుతుండగా, ఆమె కుటుంబసభ్యులు వార్డు బయట వేచి ఉన్నారు. ఈ క్రమంలోనే నర్సింగ్ సిబ్బంది ఒకరు ఐసీయూలోకి వచ్చి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనికి ముందు ఆ మహిళ బెడ్ చుట్టూ కర్టెన్‌లు వేసి బాధితురాలికి మత్తుమందు ఇచ్చాడు. ఈక్రమంలో బాధితురాలు కొంచెం స్పృహలో ఉండటంతో తన కుటుంబసభ్యులను పిలిచేందుకు ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. ఆమె స్పృహలోకి వచ్చాక కుటుంబసభ్యులకు జరిగిన విషయం తెలియజేసింది.

కాగా.. బాధితురాలి భర్త ఆస్పత్రి సిబ్బందిని నిలదీయగా.. వారు దాన్ని ఖండించారు. ఆ వెంటనే దీనిపై కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించిన అధికారులు ఆమె వాంగ్మూలం కూడా రికార్డు చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇక, ఈ ఘటనపై విచారణ కమిటీని ఏర్పాటుచేస్తామని ఆస్పత్రి అధికారి ఒకరు పేర్కొన్నారు. తప్పు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు-, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు- దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలు చదివించాలి.

- ప్రభుత్వ పాఠశాల కాకుండా ప్రైవేట్ స్కూల్లో పంపే వారి రేషన్ కార్డులు కట్ చేయాలి.
- తీన్మార్ మల్లన్న టీం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాజ్ కుమార్



**జనసముద్రం న్యూస్ జూన్ 8**

ప్రభుత్వం విద్య విధానాలపై నిర్ణయాలలో ఇదొక భాగం,ఎందుకంటే విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం కొంతవరకు వెనుకడు వేస్తుంది,దానివల్ల పేదవాళ్ళు అయినటువంటి చాలామంది చాలా కుటుంబాలు పిల్లలను,ఈ కార్పొరేషన్ వ్యవస్థలకు ప్రవేట్ పాఠశాలకు పిల్లలు పంపిస్తున్నారు, పక్క వాళ్ళను ఎదుటి వాళ్ళని చూసి గొప్పలకు పోయి వేలకు వేలు లక్షల లక్షలు కట్టుకుంటూ అప్పుల పాలవుతున్నారు, ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా సన్నబియమైన ఇంకా ఇతర పథకాలైన ఎందుకు అందిస్తుంది మధ్యతరగతి వాళ్ళు పేద కుటుంబాలు ఉంటాయని కదా అలాంటప్పుడు వేలకు వేలు లక్షల లక్షలు కట్టుకుంటూ ప్రైవేట్ స్కూల్స్ పంపించేవాళ్లు పేద వాళ్ళు ఎలా అవుతారు అని ప్రశ్నించారు.ప్రతి ఒక్క పిల్లవాడికి గవర్నమెంట్ పథకాలు అందాలంటే గత ప్రభుత్వ చెప్పినటువంటి కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు కావాలి,అదేవిధంగా రాష్ట్రం కొన్నిటికి సంబంధించి కఠిన నిర్ణయాలు కూడా తీసుకోవాలని కోరుకుంటున్నాం,అందులో ఒక భాగమే ఈ రేషన్ కార్డులు కట్ చేయడం,ఒకపక్క గవర్నమెంట్ స్కూల్లో చేర్పిస్తే ఎంత బాగుంటుందో,ఒక కుటుంబం నుంచి గవర్నమెంట్ స్కూల్ కి ఒక పిల్లవాణ్ణి పంపిస్తే ప్రభుత్వం తనకి ఏమీ అందిస్తుందో తెలుస్తుంది, బడిబాట సమ్మర్ క్యాంపు లాంటి ప్రోగ్రాలు తీసుకుంటూ ముందుకు నడుస్తున్న ప్రభుత్వానికి, ఇది కూడా వాళ్ళకు తెలిసేలా చేయాలంటే ప్రభుత్వం కూడా కొన్ని కఠిన నిర్ణయాలు ఎంతైనా తీసుకోవాల్సి ఉంది,అందులో ఒక భాగమే ఈ రేషన్ కార్డులు కట్ చేయడం,ఎందుకంటే గవర్నమెంట్ జాబ్ లో ఉన్న వాళ్లకు రేషన్ కార్డులు ఉండవు,ఈ పేదవాళ్ళు అయినటువంటి పిల్లల్ని ఎందుకు ప్రైవేట్ స్కూల్లో పంపిస్తారు,ప్రజలు కూడా దీని గురించి కొంచెం ఆలోచించండి,ప్రభుత్వం మన కోసం పనిచేస్తుంది,అంటే మనం ప్రభుత్వానికి సహకరిస్తూ, ప్రభుత్వంతో మనం పని చేయించుకోవాలి, లేని పక్షాన ప్రశ్నించాలి,మన పిల్లల్ని ప్రభుత్వ స్కూల్లోనే చేర్పించాలి,తూతుమంతంగా ప్రభుత్వ పాఠశాలలు చేర్పించండి,అని గొప్పలు చెప్పుకుంట చేతులు దులుపు కోవడమే కాకుండా ఇప్పుడున్న ప్రజా పాలన ప్రభుత్వం దీని మీద ఒకసారి ఆలోచించాలని ప్రభుత్వానికి మల్లన్న టీం తరఫున డిమాండ్ చేస్తున్నాం,అన్ని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహద పడుతుంది

- ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.08)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

సామాన్య ప్రజల మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి జీవిత బీమా పథకం ఎంతో దోహదపడుతుందని,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ ఇప్ప రవీందర్ రెడ్డి అన్నారు.భువనగిరి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ మేకర్ 2024 - 25 సంవత్సరానికి క్లబ్ క్వాలిఫైయర్ గా భువనగిరి బ్రాంచ్ టీఎస్ టు ఏరియా టాపర్స్ బద్దం సాయికిరణ్ రెడ్డి బెస్ట్ అవార్డును దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డులు దక్కించుకోవడం ఎంతో గర్వకరణంగా ఉందని అన్నారు.తనను సహకరించిన ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు.భువనగిరి బ్రాంచ్ కి అవార్డు దక్కించుకోవడం తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాంచ్ కి అవార్డు దక్కడం వల్ల కృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదగాలని భవిష్యత్తులో ఆర్థికంగా అభివృద్ధి చెంది స్థిరపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పాదిలి కృష్ణ,,బ్రాంచ్ మేనేజర్ ఆదం రూతు,భువనగిరి బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

- టిజెయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.08)**
**జనసముద్రం న్యూస్ మోటకొండూర్:-**

త్యాగానికి,సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం రోజున మోటకొండూర్ మండల కేంద్రంలోని మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్.బురాన్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఈదుల్ అదా నమాజు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి,విశ్వాసానికి,అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక.ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత,ధైర్యం,భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది.ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ బురాన్, ఉపాధ్యక్షులు అఫ్జల్, జహంగీర్, మునీర్, అన్వర్, మంజూర్, జాంగిర్, మోహిన్, గౌస్, ఖలీల్, కాజా, కాజా, అక్బర్, సలీం, చాన్, మౌలానా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఎల్కతుర్తి మండల విలేకరుల సమావేశం.

- దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలి.
- ఎల్కతుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల హాస్పటల్ గా ఏర్పాటు చేయాలి.
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి డిమాండ్.



**జనసముద్రం న్యూస్ జూన్ 8 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్నలను ఆదుకోవాలని అనేకసార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు అధికారులకు విన్నవించిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు దీని ద్వారా రైతాంగానికి రబీ సీజన్లో చివరి ఆయకట్టు రైతన్నకు అందకుండా నీరు కాల్వల ద్వారా పోవడం లేదు మధ్య మధ్యలో గండ్లు పడి నీరు వృధాగా పోతుంది. వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ చూపి శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ ,మెదక్ జిల్లాలకు సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల దవాఖానగా ఏర్పాటు చేసి ప్రమాదాల గురైన వారికి అత్యవసర చికిత్స అందిస్తే బ్రతికే వారు కానీ దూరంగా వరంగల్ ఎంజీఎం ఉండడంవల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు దీనిని గమనించి ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ కి సిపిఐ కార్యకర్తలు నాయకులు దృష్టికి తీసుకపోవడం జరిగింది వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ వంద పడగల దవాఖాన గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రభుత్వంలో కొనసాగి అర్హులైన పేదలు ఇండ్లు లేక దుర్భర జీవితం గడుపుతున్న పట్టించుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందింది, ఈ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమంది వరకే ప్రారంభించి అర్హులైన వారిని..గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదవారిని ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది రేషన్ కార్డు లేక దరఖాస్తులు చేసుకున్న వారికి అందరికి అధికారులు కృషి చేయాలని ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల . కగార్... పేరుతో మావోయిస్టులను ఏరివేస్తామని ఎన్కౌంటర్ల ద్వారా చంపడంతో మావోయిస్టులు స్వయంగా శాంతి చర్చలు జరపాలని కోరగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదు, అనేకమంది ఎన్కౌంటర్లో చనిపోతావున్నారు.. కగార్ వెంటనే ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని..సిపిఐ కోరుతుంది దేశ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ధనవంతులు ధనవంతులుగా మారిపోతున్నారు పేదవాడు మరింత పేదవాడుగా కొనసాగుతా ఉన్నాడు దారిద్ర దిగవరేఖకు సుమారు 30% నుండి 40% వరకు ప్రజల రెండు పూటల భోజనం లేక దయనీయ దుస్థితిలో జీవిస్తున్నారు విద్యా వైద్యం పూర్తిగా ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో చేతుల్లోకి వెళ్లిపోయింది.విద్యను వైద్యమును కొనుక్కునే దిశగా దేశంలో దాపురించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలు జాతీయ చేసిన వాటిని లాభాల్లో ఉన్న సంస్థలను కూడా కార్పొరేట్ రంగానికి కట్ట పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయి జాతీయవాదం పేరుతో ప్రజలను దేశ పౌరులను విభజించి వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కొనసాగ లేదని భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌక్యవాదాన్ని కాపాడ కోసం ప్రజలు ఐక్యతను చాటాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు,జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యదర్శి శనగరపు రాజకుమార్, సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, సిపిఐ మండల నాయకులు తండ ముండయ్య,బొంత మల్లయ్య, ఆరేపల్లి చంద్రమౌళి,కర్రే రామస్వామి,మిట్టపల్లి ఆనందం,తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...




**భువనగిరి,జూన్ 7 జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్,పండుగను భువనగిరి పట్టణం లోని ఈద్ గా లో ఈద్ ఉల్ అదాహ్ బక్రీద్, సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు అనంతరం,యాదాద్రి భువనగిరి పట్టణంలోని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చామల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు హిరేకర్ శ్రీనివాస్ సే వాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు. సుబ్బురి సిద్దు బోయిన బాలయ్యఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ ను జరుపుకుంటున్న మైనారిటీ సోదరులకు,ప్రత్యేక శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.

# కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం - శిశువు మృతి

- టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**జనసముద్రం న్యూస్ జూన్ 8**

కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందినట్లు ఒక కుటుంబం ఆరోపించింది. ఈ ఘటనపై బాధితులు శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చెర్లబూత్కూర్‌కు చెందిన వనిత అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆసుపత్రిలో డాక్టర్లు మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సకాలంలో చికిత్స అందించకపోవడం వల్ల శిశువు మృతి చెందిందని వనిత భర్త మహేశ్ పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

# గోదాంఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు నోముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పిఏసిఎస్ ఆధ్వర్యంలో అనాజిపురం గోదాం నందు ఎరువులు మరియు విత్తనాల విక్రయ కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు శ్రీ నోముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో కేతావత్ మహేందర్ నాయక్ ఉపాధ్యక్షులు సంఘ డైరెక్టర్లు మీసాల మల్లేష్ గుమ్మడి సురేందర్ రెడ్డి బెల్లంకొండ సురేష్ తుమ్మేటి శ్రీశైలం ఎదునూరి మల్లేష్ మాజీ సర్పంచ్ మరియు రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# డిబిఎస్ రెసిడెన్సి ని ప్రారంభించిన బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.08)**
**జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు మెట్టు వద్ద నూతనంగా నిర్మించబడిన డిబిఎస్ రెసిడెన్సి ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్,బండమీది జంగయ్య గౌడ్,దేశం శ్రీనివాస్ గౌడ్,మీసాల నరసింహ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఈద్గాలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పట్టణం లోని ఈద్గాలో బక్రీద్ సందర్భంగా వేలాది మంది ప్రత్యేక ప్రధాన లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మత గురువు లొ సృష్టికర్త అల్లా సందేశం ఇచ్చారు మరియు ప్రవక్త ఇబ్రహీం అలైహి సలాం ప్రతీక ఈ పండుగ అని తెలిపారు ప్రపంచం వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా ముస్లిం సుదారులు పొటల్ లొ ఆ అల్లా కు సమర్పించారు మరియు ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ పండుగ ముఖ్య ఉద్దేశం ప్రతి పేదవాడు ఈ రోజు కడుపు నిండు భోజనం చెయ్యాలి అని దేవుడు కోరిక అందుకే ముస్లిం ప్రజలు వారు కోసిన మేకల మూడు భాగాలు చేసి ఒకటి పేద వాడికి ఒంకోటి తన చుట్టాలుకు మరి ఒక భాగంగా తమ కు ఉంచుకుంటారు ఈ కార్యక్రమం మూలాన అక్బర్ ములిసాబ్ బాకీ ముల్సబ్. ఖాజా బషీర్ ఉద్దీన్. Ma రహీం. ఇక్బాల్ చౌదరి. ఫరూక్. ఎండీ అవైస్ చిస్తీ. ఇల్యాస్. అమీన్ మైమన్. ఖాజా అజీమ్ ఉద్దీన్. ఎండీ షరీఫ్. కాజమ్. ఎండీ జకీర్. తదితరులు పాల్గున్నారు

# టీపీసీసీ చీఫ్‌ను కలిసిన పరమేశ్వర్‌రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.8)**
**జనసముద్రం న్యూస్ ఉప్పల్:-**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కలిశారు.పరమేశ్వర్‌రెడ్డితో పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ వజ్రేష్ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి,బూపతి రెడ్డి శనివారం రోజున మహేష్ కుమార్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలను చర్చించడం జరిగింది.అనంతరం అందరు కూడా అల్పాహారం చేశారు.



# ఆర్థిక సహాయం అందజేత

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 7**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన పసుల వెంకటయ్య శనివారం ఉదయం మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీనా రవీందర్, టిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు పసుల వెంకట్, సురేష్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ ఇబ్రహీం, ఇస్మాయిల్ అలైహివ సలాంల త్యాగానికి ప్రతీక బక్రీద్

- మండలంలో ఘనంగా ఈదుల్ అజ్హ వేడుకలు

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ జూన్ 07:-**
మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఈద్-ఉల్-అజ్హ బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఇందుర్తి, ఉల్లంపల్లి, కొండాపూర్, చిగురుమామిడి, ముది మాణిక్యం, ముల్కనూర్, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో ఈద్-ఉల్-అజ్హ వేడుకలను ఘనంగా జరిగాయ. మండలంలోని మేజర్ గ్రామమైన ఇందుర్తిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్ వాజీబ్ నమాజును ఆరు ఎక్కువ తక్బీర్లతో వాజీబ్ నమాజును ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు దుఆ చేశారు. హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహి సలాం ల త్యాగాల ఫలితమే బక్రీద్ పండుగని , వారు నడిచిన



బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అల్లాహ్ మెప్పు పొందాలని మతగురువులు సందేశం ఇచ్చారు. బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నటువంటి ముస్లిం సోదరులందరికీ పలువురు రాజకీయ నేతలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందుర్తి మస్జిద్ కు ముస్లిం సోదరుల రాకతో కళకల్లాడింది. నమాజు అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు పరస్పరం ఒకరినొకరు తెలియజేసుకున్న సంతోషంతో జరుపుకున్నారు. కొంతమంది ముస్లిం సోదరులు హిందూ సోదరులను ఇంటికి పిలిపించుకొని వారికి పండుగ విందును ఇచ్చారు . స్వార్థం వీడి ప్రేమను పంచాలని భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజంలో ఎదుటి వారి బాధలను ఆకలిని ఇబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చే క్రమంలో సహాయం చేయడానికి ముందుకు ముందుండాలని మనుషులంతా ఒక్కటేనని మానవత్వం మన అభిమతమని జీవన ప్రమాణాలు కొనసాగించాలని సందేశమిస్తూ మౌలానా షాదుల్లా పండుగ నమాజును చదివించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి నన్నేమియా, షేక్ సిరాజ్ పాషా, ఎండి అబ్రార్, అశ్వక్, ఎండి జావిద్, నవాబ్, ఇక్బాల్ ,అప్సర్, అమిన్ పాషా, షంషీర్ షేక్ చాంద్, ఉమర్, అబ్బాస్, ఎండి కరీం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.08) జనసముద్రం న్యూస్**
భువనగిరి మండలం ఆకుతోట బావితండా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు హలవత్ రెడ్డి నాయక్ కూతురు వివాహం చిన్నరావుల పల్లి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతవత్ సుధాకర్,మూడవత్ శ్రీనివాస్,కోడెం శేషీ,జనగాం మహేష్,తేజవత్ శ్రీనివాస్,కొండూరు సత్యనారాయణ గౌడ్,కునుసోతూ భగవాన్ నాయక్,లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన పై పోరు యాత్ర ..

- మహిళా సంఘం సభ్యురాళ్లకు అవగాహన.



**జనసముద్రం న్యూస్ జూన్ 8ఎల్కతుర్తి మండలం.**
డ్రగ్స్ నిర్మూలనకై పోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు అలవాటు చేసుకుని యువత వారి యొక్క జీవితాలను మధ్యంతరంగా ముగిస్తున్నారని డ్రగ్స్ వలలో పడకుండా అవగాహన కార్యక్రమాన్ని దండేపల్లి, సూరారం, వీరనారాయణపురం, వల్లభాపూర్,కోతులనడుమ గ్రామాలలో మహిళా సంఘ సభ్యురాళ్లకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కవ్వా లక్ష్మారెడ్డి ఎంఈఓ రిటైర్డ్,చెప్యాల ప్రకాష్ , సాతూరి చంద్రమౌళి, మై స్లీప్, మరియు మహిళా సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

## వికసిత్ కృషిసంకల్ప్అభియాన్.

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు.
- భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ ..
- భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో..

**జనసముద్రం న్యూస్ జూన్ 8 ఎల్కతుర్తి మండలం .**
ఎల్కతుర్తి మండల కేంద్రములో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం కేవీకే మామునూరు ఆధ్వర్యంలో ఎల్కతుర్తి గ్రామం లో ఈరోజు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జే సాయికిరణ్ ప్రధాన శాస్త్రవేత్త రైతులకు 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ముందస్తు వ్యవసాయ మరియు పాడీపశువుల కు సంబంధించిన ప్రణాళికను ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను రైతులకు



వివరించడం జరిగినది. ప్రతి ఒక రైతు ఈ యొక్క సూచనలను పాటించుతు అధిక లాభాలు చేకూర్చుకోవాలని కోరారు. డా. ఇండోరియా క్రీడా ప్రధాన శాస్త్రవేత్త సస్య రక్షణ వారు మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించి వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడు. రాజకుమార్ వ్యవసాయ అధికారీ మాట్లాడుతూ రైతులు ఒకే పంట బదులుగా వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవాలి, వరి, మొక్కజొన్న పత్తితో పాటుగా వివిధ రకాల నూనె గింజల పంటలు ఆముదం, నువ్వులు, కుసుమ) మరియు పప్పు దినుసులను సాగు చేసుకోవాలని. సస్యరక్షణకు ట్రైకోడెర్మా వంటి జీవ నియంత్రిక కారకాలను వినియోగించడం ద్వారా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. జీవన ఎరువులను వీరి వీరిగా వినియోగించాలి. డా శ్రీధర్ ప్రధాన శాస్త్రవేత్త క్రీడ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సాయి కిరణ్ పశువైద్య శాస్త్రవేత్త వివిధ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించడం జరిగినది. కార్యక్రమం చివరలో రైతుల యొక్క సమస్యలకు శాస్త్రవేత్తల బృందం సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఆయిల్ పామ్ తోటను కూడా సందర్శించడం జరిగింది రైతులకు సూచనలు ఇవ్వడం జరిగందీ. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు శాస్త్రవేత్తలు డా. శ్రీధర్, డా. ఇండోరియా, డా. సాయికిరణ్, సాయి చంద్ యంగ్ ప్రొఫెషనల్, ఏఓ రాజకుమార్, ఎఈఓ ఎమ్ పూర్ణ చందర్, బాబు రైతులు పాల్గొనడం జరిగినది.

## ఉపాధిహామీ పనులు వినియోగించుకోవాలి



**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 7 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలం మాదూరు గ్రామంలో ఉపాధిహామీ కూలీల పనితీరును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలన్నారు. ఉపాధి పనులు భాగంగా చేపల చెరువుతో మత్స్యకారులకు లాభం జరుగుతుందని కూలీలు కూడా పని లభిస్తుందని అన్నారు. వారితోపాటు ఎంపీడీవో దామోదర్, ఏపీవో రాజ్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ సంపత్, శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, వేణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ముప్పికుంట గ్రామంలో ఘనంగా బక్రీద్ వేడుకలు





**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 8:-**
బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బక్రీద్ (ఈద్-ఉల్-ఫితర్) వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆయన ముప్పికుంట్ల గ్రామంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా వాజిద్ నవాజును ఆచరించారు. ప్రత్యేక దువా ను పాటించారు. ప్రార్ధన స్థలాల కు ముస్లిం సోదరులు చిన్నలు పెద్దలు అని తేడా లేకుండా పండగ రోజు కొత్త బట్టలతో బక్రీదు ప్రత్యేక నవాజ్ ను నిర్వహించారు. నవాజ్ అనంతరం ఒకరినొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆ లింగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ షేక్ శుక్రు అహ్మద్, షేక్ రఫీ, మదర్ సాహెబ్, నాగుల మీరా, ఇలియాస్, ఆదాం, రంజాన్, ఇబ్రహీం, బాబు, జానీ మియా, మస్తాన్, జాన్ పాషా టైలర్, మీరా సాహెబ్, ఖాసిం, అబ్దుల్, ఖాసీం సాబ్, చాంద్, జిలాని పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారంకై,చట్ట పరిరక్షణ కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.08) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని,ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం ఈ నెల 9న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని విమర్శించారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా మున్సిపల్ పట్టణాల్లో,నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని,పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని,ఉపాధి



హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి పనిముట్లు ఇవ్వాలని,పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి అందించాలని కోరారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్,ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని,నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి,ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని అన్నారు. పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్సులు,నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని,ఆధార్ కార్డుతో లింక్,ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు,కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని,చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి,ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని,వాచర్లను,సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని,సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని,అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని,పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని,పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలనే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 7 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన పసుల వెంకటయ్య శనివారం ఉదయం మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పలపు లింగంరాజు, గ్రామ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు పసుల వెంకట్, శేఖర్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కె పి హెచ్ బి ఈద్గా లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 8**
కూకట్పల్లి పరిధిలో బక్రీద్ పండుగ అంటే త్యాగానికి, నమ్మకానికి, భక్తికి ప్రతీక. ఈ పవిత్ర దినం మానవ జీవితంలో విశ్వాసం ఎంత గొప్పదో, దైవం కోసం మనం చేసే త్యాగం ఎంత విలువైనదో గుర్తు చేస్తుంది. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగానికి గుర్తుగా చేసుకునే పండుగను అని ఈద్-ఉల్-అజ్హా మనందరినీ: ప్రేమ, క్షమ, దయతో ఉండమని,పేదల పట్ల దయ చూపమని,సమాజంలో ఒక్కరిని కాదూ అందరిని భాగస్వాముల్ని చేయమని,నిస్వార్థంగా దైవానికి అర్పించదలచిన మనస్సు కలిగినవాళ్లం కావాలని నేర్పిస్తుంది.

## త్యాగానికి,మానవత్వానికి ప్రత్యేక బక్రీద్ పండుగ

- బండారి శ్రీనివాస్ గౌడ్ ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.08) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
బక్రీద్ పండుగ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డి గుడాలోని ఈద్గా దగ్గర కు వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస గౌడ్. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ “భద్రత,శాంతి,మానవత్వానికి ప్రతీకగా నిలిచే భక్రీద్ పండుగ మనసుల్ని మృదువుగా



చేసి,స్నేహబంధాలను బలోపేతం చేస్తుంది. ఈద్ రోజు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,శాంతి, అభివృద్ధి నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. మతాలు వేరు అయినా మన హృదయాలు ఒక్కటే అన్న భావనను భద్రపరచాలనీ, మతసామరస్యాన్ని మరింత పరిపుష్టిగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ ముస్లిం సోదరులు భద్రతగా, సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, వారికి మరియు వారి కుటుంబాలకి భవిష్యత్తులో ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు,జమ మసీద్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అనూబాయ్,ప్రధాన కార్యదర్శి నబి,ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు కుతుబుద్దిన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షౌకత్ మియా,జామా మజీద్ ఇమామ్,నాయకులు ఫిరోజ్, జహంగీర్, షకీల్,ఎం ఏ ఖలీల్,సలీం,జహంగీర్,షకీల్,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పర్వదినం.

● త్యాగానికి ప్రతీక బక్రీద్.

**అల్లూరి జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 08**

చింతపల్లి :- త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పర్వదినం "బక్రీద్" దీనినే ఈద్-ఉల్ - ఆదా అని కూడా సంబోధిస్తారు. ప్రవక్త ఇబ్రహీం కు లేకలేక మగ బిడ్డ జన్మిస్తాడు. అల్లా పట్ల ఎంతో భక్తి గల ప్రవక్త ఇబ్రహీంకు ఆ బిడ్డ అంటే అమితమైన ప్రేమ. ఈ క్రమంలో ఇబ్రహీం అల్లా నుంచి తనకు అత్యంత ఇష్టమైన బిడ్డను తన మార్గంలో ఖుర్బానీ ఇవ్వాలని కల రావడంతో ఆ విషయాన్ని కుమారుడైన ఇస్మాయిల్ కు చెప్పగా కుమారుడు అందుకు సుముఖత వ్యక్త పరచిన సందర్భంగా ఇబ్రహీం అల్లాహ్ పట్ల భక్తితో తన కొడుకును బలి



ఇవ్వడానికి మహమ్మద్ ప్రవక్త ఇబ్రహీం సంసిద్ధుడై. తన ప్రియమైన కుమారుడు ఇస్మాయిల్ ను అల్లాహ్ మార్గంలో బలి ఇచ్చేందుకు సిద్ధపడటంతో ఇబ్రహీం, ఇస్మాయిల్ ల యొక్క భక్తిని మెచ్చిన అల్లా బలిపీఠం పై నుంచి ఇస్మాయిల్ ను తప్పించి ఆ స్థానంలో మేకను బలి ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లిమ్ లు నిర్వహించుకునే పర్వదినం బక్రీద్. దీనినే ఈద్-ఉల్ - అదా అని అంటారు. త్యాగ నిరతికి గుర్తుగా ముస్లింలు ప్రతీ ఏటా జిల్ హజ్ నెల మొదటి పదవ రోజు ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. అందులో భాగంగా శనివారం స్థానిక మజీద్ ఈ క్యాబా లో మత గురువు (ఇమామ్) షహీద్ ముస్లింల చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టత ను వివరించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని మత సామరస్యాన్ని చాటుకున్నారు. అదే క్రమంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు ముస్లింలు ఖుర్బానీ ఇచ్చి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్, కమిటీ సభ్యులతో పాటు చింతపల్లి పరిసర గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

# మంచి అధికారులను ఒంటిమిట్ట మండలానికి వేయించండి-మంత్రికి టిడిపి నాయకుల వినతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 7:**

కడప పట్టణం లోని మాధవి కన్వెన్షన్ సెంటర్లో జరిగిన డిసిసిబి, డి సి ఎం ఎస్, చైర్మన్ ల ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవాణాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని శనివారంఒంటిమిట్ట మండల నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండలానికి మంచి అధికారులను వేయించి ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు



కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మంత్రిని కోరారు. ముఖ్యంగా మండలంలో రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు వారి సమస్యల పరిష్కారం పట్ల ఆశాఖ అధికారులు స్పందించడం లేదని వైస్సార్ ప్రభుత్వంలో ఏ విధంగా వ్యవహరించారో అదే శైలిని కొనసాగిస్తున్నారని నాయకులు మంత్రికి వివరించారు. తాను ఈనెల 19వ తేదీ వరకు నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని ఆయన నాయకులకు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండల సీనియర్ నాయకులు చింతరాజుపల్లి బొడ్డే వెంకటరమణ, రాజుగుడుపల్లి ఎంపిటిసి ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, మామిళ్ళ రామకృష్ణయ్య, యువ నాయకులు వినోద్ రెడ్డి, బాలకృష్ణ, శ్రీరామ్ బొడ్డు రాయల్, మఠం రాజు తదితరులు ఉన్నారు.

# చమర్తికి ఘనస్వాగతం పలికిన కోన రాచపల్లి తెలుగు తమ్ముళ్లు.

● శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న చమర్తి.

● కోన రాచపల్లి నందు బండలాగుడు పోటీలను ప్రారంభించిన చమర్తి.

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూన్ 7**

ఒంటిమిట్ట మండలం కోన రాచపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు శనివారంశ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీరాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి గ్రామస్తులు బ్యాండ్ వాయిద్యాల మధ్య టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలుకుతూ చమర్తికి మరియు తెలుగు తమ్ముళ్లకు దుశ్యాలువ



కప్పి ఘనంగా సన్మానించిన కోన రాచ పల్లి గ్రామస్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అంతేకాకుండా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన జోడెద్దుల బండలాగుడు పోటీలను చమర్తి ప్రారంభించడం జరిగినది. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలకు మొదటి బహుమతిగా రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుగారు 50,000 వేల రూపాయలు ప్రకటించడం జరిగినది. రెండవ బహుమతిగా గీతాంజలి విద్యాసంస్థల అధినేత గీతాంజలి రమణ 40,000, మరియు ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మరియు ఎస్వీ రమణ వారిరువురూ కలిపి మూడో బహుమతిగా 30,000 వేల రూపాయలు ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, గీతాంజలి రమణ,ఎస్ వి రమణ,బొబ్బిలి రాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రమణ, మాజీ సర్పంచ్ బాలి పోగు సుబ్బయ్య, మాజీ సర్పంచ్ భాష, ఎస్ మస్తాన్, ముద్దు కృష్ణారెడ్డి, దేవగిరి సుబ్బ నరసయ్య, సగినాల నరసింహులు, వెంకటరమణ, బన్నీ, సుబ్బానాయుడు, మహేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, పరుశురాం నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు, మహిళలు, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# రాజకీయ విద్రోహ శక్తి పిన్నెల్లి..!

● ఫ్యాక్షన్ సంస్కృతిపై ఉక్కుపాదం..!

● పిన్నెల్లి సోదరుల అరెస్ట్ తో జెవిశెట్టి సోదరులకు ఆత్మశాంతి..!

● మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం..!





**జనసముద్రంన్యూస్, జూన్ 8, వెల్దుర్తి మండలం**

మాచర్ల నియోజకవర్గానికి పట్టిన పీడ, రాజకీయ విద్రోహ శక్తి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో ఇటీవల ప్రత్యర్థుల చేతిల్లో హతులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల దశదిన కర్మ, సంతాప సభలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.., జంట హత్యల కేసులో ఎంతటి వారున్నా.., వదిలే ప్రసక్తే లేదన్నారు. పచ్చని పల్లెల్లో పిన్నెల్లి సోదర్లు కాలుష్యాన్ని సృష్టించి.., విషబీజాలను నాటుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు, దౌర్జన్యాలతో నియోజకవర్గాన్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే.. ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఫ్యాక్షన్ శక్తుల వెన్నులో వణుకు పుట్టించేలా కూటమి ప్రభుత్వం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే దాడులు చేయించి, అలజడులు సృష్టిస్తున్నారని ఆయన వాపోయ్యారు. పల్నాడు ప్రశాంతత కోసం సంఘ విద్రోహ శక్తులను చట్టప్రకారం శిక్షిస్తామన్నారు. జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**కోవర్టు రాజకీయాలు మానుకోకుంటే ఖబడ్దార్..!**

కోవర్టు రాజకీయాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని పిన్నెల్లి సోదర్లును ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. వెనుకబడిన మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంటే.. పిన్నెల్లి సోదర్లు రాజకీయ పబ్బం కోసం నీచ రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆయన మండిపడ్డారు. వరికపూడిశెలను నిర్మించి.., పల్నాడు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. నీలి, కూలి మీడియాలను అడ్డంపెట్టుకుని రెచ్చిపోతే.., ఊచలు లెక్కపెట్టడం ఖామమని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వాన్ని కించపర్చేలా పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తలస్సేమియా మేజర్ అనే వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి జవాన్ ఫౌండేషన్ వారు ఆర్థిక సాయం.

**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి జూన్.08.**




ఉయ్యూరు గ్రామం నందు టీ. కామేశ్వరరావు కుమార్తె అయిన అశ్విత తలస్సేమియా మేజర్ అనే వ్యాధితో బాధపడుతుంది. చిన్నారి అశ్విత వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని చెక్కు రుపేనా జవాన్ ఫౌండేషన్ ఫౌండర్ పాతూరు వీర్రాజు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్(ఎమ్మెల్సీ) చేతుల మీదగా అశ్విత కుటుంబ సభ్యులకు ఈరోజు 7/6/25, శనివారం అందజేయడం జరిగింది.యలమంచిలి బాబు రాజేంద్ర ప్రసాద్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ సహకారం అవసరమైన చోట సానుభూతి కాదు మనం చూయించాల్సింది వీలైతే సహాయం చేయడమే మన విధి అని చెప్పుకొచ్చారు ఇబ్బందుల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్న జవాన్ ఫౌండేషన్ సభ్యులని అభినందించారు.

# పల్లా సింహాచలం మృతికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సంతాపం..!

**జనసముద్రంన్యూస్, జూన్ 8 మాచర్ల:**



తెలుగుదేశం పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే సింహాచలం (93) మృతి పట్ల పల్నాడు జిల్లా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలానే నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు పల్లా సింహాచలం మృతి పట్ల సంతాపం ప్రకటించారు.



# నేడు మాచర్ల పట్టణంలోని కిడ్స్ స్కూల్ వద్ద సిసి రోడ్ కి జరుగనున్న భూమి పూజ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూన్ 8, మాచర్ల**

మాచర్ల పట్టణంలోని కిడ్స్ స్కూల్ దగ్గర ఈరోజు అనగా 8.6.25 ఆదివారం సిసి రోడ్ కి భూమి పూజ కార్యక్రమం జరుగుతుంది. ఈ భూమి పూజా కార్యక్రమంలో మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మధార్ సాహెబ్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు చేతుల మీదుగా జరుగును. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని దుర్గారావు పిలుపునిచ్చారు.

# కార్యకర్త కుమారుడి భౌతిక దేహాన్ని సందర్శించిన పిన్నెల్లి రామా.



**జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) , జూన్ 8.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండల పరిధిలోని భైరవుని పాడు గ్రామానికి చెందిన బోయ మహేష్ రెడ్డి ( పి ఆర్ కె వ్యక్తిగత సిబ్బంది) కుమారుడు అనారోగ్యంతో మరణించారు. ఆ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# నూతన కన్వీనర్ బాధ్యతలు స్వీకరించిన :శ్రీనివాసులు

● ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన: చిన్న ప్రవీణ్



**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 08**

చిలమత్తూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కన్వినర్ గా ఎగువింటి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు చిలమత్తూరు మండల జనసేన పార్టీ నాయకులు కలిసి జనసేన పార్టీ తరుపున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ.వి రమణ, మండల కన్వినర్ చిన్నా ప్రవీణ్, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు,మండల ఉపాధ్యక్షులు వెంకటశివ, మండల నాయకులు ఆంజనేయులు,వి. మనోహర్,వేంకటాద్రి,కృష్ణమూర్తి, సోముశేఖర్,వార్డ్ మెంబెర్ శంకరప్ప, రామాంజి,మనోహర్,రమేష్ రెడ్డి, జగదీష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# టీచర్ రాణి కుమారి భౌతిక కాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి



**రామాపురం, జన సముద్రం న్యూస్ జూన్ 8:**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి శనివారం రామాపురం మండలం, కల్పనాయుడు చెరువుకు చెందిన టీచర్ రాణి కుమారి యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది. దీంతో ఆమె భౌతిక కాయానికి నిచ్చల్ నాగిరెడ్డి పూలమాల చేసి ఘన నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ.... టీచర్ రాణి కుమారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమాని కై ప్రభుత్వం కృషి-ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.08)**

**జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-**




రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాని కై కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను శనివారం రోజున లబ్ధిదారులకుఎమ్మె ల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమా నికి కట్టుబడి కృషి చేస్తూ ముందుకెళుతుందన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సామ మధుసూద న్ రెడ్డి,మోహన్ రెడ్డి,తడక వెంకటేష్,రమేష్,పాక మల్లేష్ యాదవ్,మర్రి నరసింహా రెడ్డి,భారత లవ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,ఫకీర్ మల్లారెడ్డి,ప్రకాష్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,జి.రమేష్ గౌడ్,సందీప్,కుక్క కుమార్,సీత సుధాకర్,చేరాల మహేష్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి వెన్నుపోటుల సమాహారం జగన్..!

- ద్రోహులతో నిండిన పార్టీ వైసీపీ..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజం..!



**జనసముద్రంన్యూస్, జూన్ 8, వెల్దుర్తి మండలం**
వెయ్యి వెన్నుపోటులకు సమాహారం పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., అన్నీ వర్గాలకు వెన్నుపోటు పొడిచి.., సిగ్గులేకుండా వెన్నుపోటు దినం అని కార్యక్రమాలు చేయడం సిగ్గు చేటు అన్నారు. పిన తండ్రికి .., కన్న తల్లికి, తోడబుట్టిన చెల్లెలకు వెన్నుపోటు పొడిచి వారి కుటుంబాలను వీధిన పడేసిన పరమ దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. బడుగు బలహీన, అణగారిన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా వారి వెన్ను విరిచి ఐదేళ్లు నరకం చూపించారని ఆరోపించారు. వైన్, మైన్, ల్యాండ్, శాండ్ కుంభకోణాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వెన్ను విరిచి.., లక్షల కోట్లు దోచుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. చదువుకున్న యువత ఆశలపై నీళ్లు చల్లి.., వారి బంగారు భవిష్యత్తును అంధకారంలో పడేసింది మీరు కాదా అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిలదీశారు. ఎస్సీ – ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిన జగన్ రెడ్డి.. వారిని సామాజికంగా దెబ్బతీశారని వివరించారు. దుల్హన్ పథకాన్ని రద్దుచేసి, ముస్లింలను నిలువున మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని విధాలుగా మోసం చేసి.., నేడు వెన్నుపోటు దినం అంటూ రోడ్డెక్కడం హాస్యస్పందంగా ఉందన్నారు. అందుకే ప్రజలు జగన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా బాగా బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో అన్నీ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ.., ప్రజల మన్ననలను పొందుతోందని చెప్పుకొచ్చారు. గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని లెక్కలు వేసుకుంటూ.., పథకాలకు అయ్యే ఖర్చులను బేరీజు చేసుకుంటూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎంతో నిబద్ధతతో ముందుకు పోతున్నారని వివరించారు.

**ఫ్యాక్షనిస్టులు, రౌడీ షీటర్లే మిత్రులు..!**

గంజాయి మామ జగన్ రెడ్డికి ఫ్యాక్షనిస్టులు, రౌడీ షీటర్లే మిత్రులని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు. తెనాలిలో గంజాయి బ్యాచ్ పోలీసులపై దాడి చేసి.., హల్చల్ సృష్టిస్తే.., వారికి మద్దతు ఇచ్చి.. పరామర్శకు వెళ్లడం విడ్డూరమన్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయం మూడు హత్యలు, ఆరు దౌర్జన్యాలతో విరాజిల్లుతుంటే.. ఆయనకు పార్టీలో జిల్లా పదవులు కట్టబెట్టి.., ప్రోత్సహిస్తుంటారని విమర్శించారు. దందాలు, దౌర్జన్యాలు, దాడులు చేసేవారికి వైసీపీలో జగన్ రెడ్డి పెద్దపేట వేస్తారని ఆరోపించారు. అందుకే ఏపీలో సైకోలను సాగనంపి.., ప్రజాస్వామ్యానికి ప్రజలు పట్టం కట్టారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగం, దానగుణాలకు ప్రతీక “బక్రీద్” పండుగ

- బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి



**రాయచోటి, జన సముద్రం న్యూస్ జూన్ 8:-**
సమాజ హితం కోసం మహమ్మద్ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ.. దానం, సాయం, త్యాగం వంటి సుగుణాలను ప్రతిబింబింపజేస్తుందని ఈ పండుగ సమస్త మానవాళికి ఆదర్శనీయమని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి పాల్గొన్నారు.దఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ముస్లీంలు జరుపు కుంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రికి అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాక్షించారు. ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అలవర్చుకోవాలని నిచ్చల్ నాగిరెడ్డి ప్రజలకు సందేశానిచ్చారు. బక్రీద్ ప్రార్థన అనంతరం నిచ్చల్ నాగిరెడ్డి ప్రజలకు బక్రీద్ పండుగ శు భాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# దేశవ్యాప్త కులగననకు అంత సమయం ఎందుకు

- 2027 కాదు, 2025 లో ప్రారంభించి 2026 లోనే కులగణన పూర్తి చేయాలి
- దేశవ్యాప్త కులగణన కోసం కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలి
- బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ జంగం సంతోష్ డిమాండ్



**ఖానాపూర్ నియోజకవర్గం, జనసముద్రం న్యూస్ జున్ 08**
కులగనన మొదలుపెట్టి సంపూర్ణంగా పూర్తయ్యే వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ జంగం సంతోష్ అన్నారు. వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీలు చేస్తున్న పోరాటానికి తలొగ్గి కేంద్రం దేశవ్యాప్తంగా జనగణనతో పాటే కులగణన చేస్తామని ప్రకటించినది. కానీ మొన్న కేంద్ర ప్రభుత్వం వచ్చే 2027 సంవత్సరంలో మార్చి మొదటి తేదీన మొదలు పెడతామని షెడ్యూలు విడుదల చేయడాన్ని బీసీలు ఒప్పుకోరని, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేసి ఈ సంవత్సరం 2025 లో కుటుంబాలను గుర్తించి 2026లో కులగణనను పూర్తి చేయాలని సంతోష్ డిమాండ్ చేశారు. 2027 అంటే ఇంకా రెండు సంవత్సరాలు కులగణన చేసేదైతే ఇప్పుడే కేంద్రం ఎందుకు ప్రకటించిందని, కులగణనను చేసి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాష ప్రకారం పెంచాలని బిసి నాయకులు దశాబ్దాలుగా పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి కులగణన చేస్తామని చెప్పినందుకు దేశవ్యాప్తంగా బీసీలు ఎంతో సంతోషపడ్డారని కానీ కేంద్ర ప్రభుత్వం కేంద్ర సెక్రటేరియట్ లో ఉన్న అగ్రకుల అధికారుల తప్పుడు సలహాలతో రెండు సంవత్సరాల గడువుతో షెడ్యూలు విడుదల చేసిందని వారు ఆరోపించారు. అత్యంత కమ్యూనికేషన్, టెక్నాలజీ కలిగి ఉన్న భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుకుంటే ఆరు నెలల్లోనే దేశవ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్ర కులగణనను పూర్తిచేసే అవకాశం ఉందని కానీ 2027 లో ప్రారంభిస్తాం అని చెప్పడంలో దేశంలోని బీసీలు కొంత అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం అతి తొందరగా కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంపు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా దామాషా ప్రకారం కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచితేనే న్యాయం జరుగుతుందని, లేదంటే కులగణన తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకుందామంటే బీసీలు సహించలేరని ఈ విషయాన్ని కేంద్రం గుర్తించాలని వారు హెచ్చరించారు. భారత ప్రధాని ఒక బీసీ బిడ్డగా తాము అమితంగా గౌరవిస్తామని, ఇదే సమయంలో గతంలో బిజెపిలో ఉన్న కొద్ది మంది పెద్దలు రిజర్వేషన్లను కుల గణనకు వ్యతిరేకంగా మాట్లాడారని, ఇప్పుడు కూడా బీహార్, తమిళనాడు , ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే కులగణన అంశాన్ని ఆటకెక్కిస్తారేమోనని సందేహం కలుగుతుందని, ఎలాంటి సందేహాలకు అనుమానాలకు తావు ఇవ్వకుండా ఉండాలంటే ఈ 2025 సంవత్సరంలోనే విధివిధానాలను రూపొందించి కులగణన ప్రక్రియను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. కులగణన పై కేంద్రం అనుసరించాల్సిన విధివిధానాలు, ప్రశ్నావళి, కులాల సామాజిక స్థితిగతులపై పూర్తిగా అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి బీసీ సమాజం తరఫున ఒక నివేదిక ఇవ్వడానికి ఈనెల రెండో వారంలో హైదరాబాదులో బీసీ మేధావులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి జాతీయ సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస గౌడ్, బిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు మాజీ ఐఎఎస్ చిరంజీవి, జులై మొదటి వారంలో ఢిల్లీలో కులఘనణ పై అఖిలపక్ష రాజకీయ పార్టీల ఓబీసీ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. దేశంలో కులగణన ప్రారంభమై ముగిసే వరకు, అలాగే కులగణన వివరాలు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య, మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం, జన్నారం మండలం బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంట మహేష్, మున్నూరు కాపు సంఘం పొనకల్ గ్రామ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ నూతన ఎస్ఐ గా భాద్యతలు స్వీకరించిన ప్రశాంత్ వర్ధన్




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్8)**
వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల నూతన ఎస్ఐ గా ప్రశాంత్ వర్ధన్ ని నియమిస్తు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.శనివారం నాడు పెద్దెముల్ ఎస్ఐ గా ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలని స్వీకరించారు.ఇదివరకు ఈయన వికారాబాద్ టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వర్తించారు.

# డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని, మరియు డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్ రెడ్డి ని అభినందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కడప, జనసముద్రం న్యూస్ జూన్ 8:**
కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని మరియు డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్ రెడ్డి, లను శనివారం డిసిసి బ్యాంకులో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి రైతులకు కావలసిన రుణాలు విరివిగా ఇప్పించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు.

# నేడు గాడి నరసింహారెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా అన్నదానం



**ముక్కా వారి పల్లె జన సముద్రం న్యూస్ జూన్08**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం ముక్కావారి పల్లె జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అన్నదాన ఆశ్రమము నందు ప్రత్యేక అన్నదానం జరిపిస్తున్నట్లు అన్నదాన కార్యక్రమంలో కీర్తిశేషులు గౌరవనీయులు గాడి నరసింహారెడ్డి ధర్మపత్ని శ్రీమతి గాడి వెంకటసుబ్బమ్మ కుమారుడు గాడి అరవింద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు వారి చేతులు మీదుగా అన్న సమర్పణ చేయనున్నట్లు ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి కొనసాగుతుందని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేక ప్రకటనలో తెలిపారు

# త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 8**
ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా వద్ద ఉన్న ఈద్గా గ్రౌండ్లో ముస్లిం మైనార్టీ మరియు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్యఅతిధిగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. కులమతాలకు అతీతంగా డివిజన్ లోని ప్రజలందరూ అన్ని పండుగలు కలిసిమెలసి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కొర్రెముల గ్రామ బిజెపి టీం





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.08) జనసముద్రం న్యూస్**
కొర్రెముల గ్రామ శాఖ అధ్యక్షుడు జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మేడ్చల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి,ఘట్కేసర్ మండల్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు కొర్రెముల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కొర్రెముల గ్రామ బిజెపి కార్యకర్తలు అంతా హాజరై సుదర్శన్ రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కొర్రెముల గ్రామ చిన్నారులకు ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఖాతాలు ఉచితంగా తన వైయస్సార్ ట్రస్టు ద్వారా అకౌంట్ తెరిపించి పాస్ పుస్తకాలు చిన్నారులకు పంపిణీ చేయడం జరిగింది.అలాగే కొర్రెముల గ్రామ డ్వాక్రా మహిళల సౌకర్యార్థం వారికి అవసరమైన వస్తువులు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జగదీష్ తో పాటు ఉపాధ్యక్షుడు జానకిరామ్,జనరల్ సెక్రటరీ నూనె ముంతలా వెంకన్న,బూత్ అధ్యక్షులు కొప్పుల నర్సింగరావు,కట్ట స్రవంతి నందు గౌడ్,కప్పరి హరినాథ్,సీనియర్ నాయకులు నరేంద్ర చారి,పాండు చారి,స్వామి,నరసింహ,సన్నీ ఉదయ్,మెట్టు బాలకృష్ణ, సాయి, వికాస్, వడ్లకొండ రాము, శివ, సంపత్, ధనుష్, వెంకట్, సోను, నాగరాజ్, కార్తీక్,మెట్టు బాలకృష్ణ,క్రాంతి,సంతోష్,లోకేష్,చిలుకల శివ, మహేష్, వెంకటేష్, అనిల్, బబ్లు, రాము ,శ్రీనివాస్, చందు, భరత్ సన్నీ,శశి ,మధు, చైన్, జైహింద్, హేమంత్,కార్తీక్,అలాగే మహిళా నాయకురాలు వనజ,స్వర్ణ,నవిత,భాగ్యమ్మ,లావణ్య,వైష్ణవి,స్రవంతి,అశ్విని,అనురాధ,మాధవి,లక్ష్మీ,శ్రుతి,పింకీ,జనాభి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కొర్రెముల గ్రామంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు ఆల్పాహారం,పండ్ల పంపిని
- రోహితన్న యువసేన అధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 8)**
తాండుర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జన హృదయ నేత తాండూరుని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు తాండూరు ప్రజల ముద్దు బిడ్డ పైలట్ రోహిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో అభిమానులు, కార్యకర్తలు,రోహితన్న యువసేన సభ్యులు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు ఉదయం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం,పండ్లను పంపిని చేసారు.తర్వాత పట్టణంలో ని శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రోహిత్ రెడ్డి పాల్గోని రక్తదానం చేసిన అభిమానులను,కార్యకర్తలను అభినందించారు.అనంతరం వారి నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గోని కేక్ కట్ చేశారు.అభిమానులు భారీ యెత్తున కటౌట్లు ఏర్పాటు చేశారు.డప్పు వాయిద్యాల నడుమ,బాణాసంచ కాలుస్తూ, మిటాయిలు తినిపిస్తు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలు నాకు కొండంత బలం అని రోహిత్ రెడ్డి వ్యాఖ్యనించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,యువనాయకులు,వివిధ మండలాల అద్యక్షులు,మాజీ గ్రంథాలయ చైర్మన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,బిఆర్ఎస్వి నాయకులు,రోహితన్న యువసేన సభ్యులు, అభిమానులు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తధీతరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం 08,జూన్.2025

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక బ్రహ్మోత్సవాలు





**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.జూన్.08.**

గుడివాడ పట్టణం పాటిమీద,జగన్నాధపురం లో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములలో భాగముగా ఈరోజు యాగశాల ప్రవేశం మరియు కుంభారాధన ద్వార తోరణ పూజ అగ్ని ప్రతిష్టా హోమం మరియు ధ్వజారోహణ గరుడ పటమును ధ్వజస్తంభమునకు ముక్కోటి దేవతల ఆవాహన కొరకు ఎగురవేయుట జరిగినది. ఈ సందర్భంగా సంతానం లేని దంపతులకు గరుడ ముద్దా ప్రసాదముగా అందజేయడం జరిగినది
అని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు ఈ కార్యక్రమంనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం శివరాం ప్రసాద్ ( చిట్టిబాబు) భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉన్నారు. ప్రతిరోజు నిర్వహించే ఈ కార్యక్రమం నకు పూలంగి సేవ దాతలుగా విజయ సాయి హాస్పిటల్స్ అధినేత చాగంటిపాడు రాజ్ కుమార్ మరియు పెద్దపారపూడి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సనక శ్రీనివాస్ మరియు అన్నపూర్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత గుడివాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పాలడుగు వెంకటరావు విరాళములను అందజేసియున్నారు విరాళములకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపి దుస్సాలువ తో సత్కరించి శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేయడం జరిగింది.


## సుబ్బురు సిద్దేశ్ బామ్మర్ది మంగ మల్లేష్ ఉషశ్రీ వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జనసముద్రం న్యూస్ జూన్.08**
**యాదాద్రి భువనగిరి జిల్లా :**



భువనగిరి జిల్లా కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు సుబ్బురు సిద్దేశ్ గారి బామ్మర్ది మంగ మల్లేష్ ఉషశ్రీ గారి వివాహ వేడుకల్లో పాల్గొన్న పిసిసి డెల్గేట్ తంగళ్ళపల్లి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరే కార్ శ్రీను నూతన వధూవరులను
ఆశీర్వదించారు జరిగినది ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బోయిని బాలయ్య యూత్ కాంగ్రెస్ నాయకులుఎండి కరీంతదితరులు పాల్గొనడం జరిగింది.

## నాగార్జున డైరీ ఆధ్వర్యంలో ఆడ కూతురి వివాహమునకు 10,116 అందజేత



**జనసముద్రం న్యూస్ జూన్ 8**

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి(మంతెనపల్లె )గ్రామానికి చెందిన మంతెన ఐలయ్య కుమార్తె మంతెన సుకన్య వివాహం శనివారం జరగగా ఈ వివాహమునకు నాగార్జున డైరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు హాజరై డైరీ నుండి 10,116 అందించారు. ప్రభాకర్ రావు మాట్లాడుతూ నాగార్జున డైరీ కి పాలు సరఫరా చేసే ప్రతి గ్రామంలో ఉన్న పాడి రైతు కుటుంబంలోని ఆడ కూతురి వివాహం డైరీ ద్వారా పుస్తె మట్టేలకు బదులుగా 10,116 రూపాయలు అందిస్తున్నామని తెలుపుతూ ఇప్పటివరకు డైరీ నుండి 577 మంది ఆడ కూతుర్ల వివాహముకు 58,36,932 అక్షరాల యాభై ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు అందించామని, పాడి పశువుల కొనుగోలుకు రుణాలు, సాధారణ భీమా, ప్రమాద బీమా ,లక్ష రూపాయలు పశువులకు బీమా మరియు వైద్య సదుపాయం మొదలగు కార్యక్రమాలు చేపట్టడం వల్లనే పాడి రైతులు మమ్మల్ని వారి కుటుంబ సభ్యులుగా భావించి మా వెన్నంటే ఉంటున్నారు అని పేర్కొన్నారు. ప్రైవేట్ డైరీ సెక్టర్లలో అత్యధిక పాల సేకరణ కలిగిన డైరీ నాగార్జున డైరీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గణేష్ రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ ,ఎల్ ఎం మల్లారెడ్డి, రూట్ సూపర్వైజర్ శ్రీధర్ రావు స్థానిక ఏజెంట్ నరేందర్ రెడ్డి, గ్రామ రైతులు ,ప్రజలు ఈ పెళ్లి వేడుకలో పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట పూజలు ఘనంగా ప్రారంభం నిర్వహించిన గౌడ సంఘం కులస్తులు




**జనసముద్రం న్యూస్ జూన్ 8 ఎల్కతుర్తి మండలం .**

ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో హోమం పూజ కార్యక్రమం ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ఘనంగా జరిగాయి.గౌడ కులస్తులు పెద్ద ఎత్తున డప్పు చప్పుల మధ్య పూజా కార్యక్రమానికి తరలివచ్చి తమ కుటుంబ సభ్యులతో హోమ పూజలో పాల్గొన్నారు.మొదటి రోజు శుక్రవారం నాడు జమాదాగ్ని,మహాముని విగ్రహాలను ఊరిగించారు. శనివారం హోమం పూజ నిర్వాయించారు.ఆదివారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదాగ్ని ముని,శిల యంత్ర ప్రాణ ప్రతిష్టపన,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తునట్టు తెలిపారు.
సోమవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించుట, కళ్యాణం జరుపబడునని గౌడ సంఘము నాయకులు తెలిపారు.

**శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి కలశం బహుకరణ**

వీరనారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షులు, నార్లగిరి మొగిలి ఆయన కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి 65,000 వేల రూపాయలు విలువచేసే కళషము ను గుడికి బహుమనంగా ఇచ్చారు.ఆయన కళషమును చెన్నై నుండి తీసుకువచ్చారు.

## మర్పల్లిలో బుగ్గలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీ చైర్మన్ సునీతారెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 8)**



బషీరాబాద్ మండలంలోని మర్పల్లిలో శివారులోని బుగ్గ లింగేశ్వరా స్వామి ఆలయాన్ని వికారాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ పట్నం సునీతారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.గతంలో నిలువ నీడలేని స్వామివారి కి ప్రతేకమైన శిలలతో ఆలయ మంటపాన్ని నిర్మించారు.అందులో శివలింగాన్ని ప్రతిష్ఠించారు.
ఈ కార్యక్రమములో ప్రముఖ న్యాయవ్యాధి మనోహర్ రావు,మాజీ కౌన్సిలర్ పరిమళ,మాజీ ఎంపీటీసీ రాజు,మాజీ సర్పంచ్ బసంత్,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా బక్రీద్ పండుగ

**- ఈద్గా మసీదుల్లో సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**
**- శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,మాజీ బిసి కమిషన్ సభ్యులు**




**జనసముద్రం న్యూస్.జూన్.08.**

తాండుర్ పట్టణం లోని ఖాంజపూర్,చెన్గేష్ పుర్ రోడ్డు సమీపంలో గల ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గోని బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింమతపెద్దలను,ముస్లింసోదరులను ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పండుగ సంధర్భంగా ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి,మాజీ బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలియజేసారు.
త్యాగనిరతిని చాటే బక్రీద్ పర్వదినాన్ని తాండూరులో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలోటీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,రాష్ట్ర ప్రచార సమన్వయకర్త కర్ణం పురుషోత్తంరావు, సీనియర్ నాయకులు అబ్దుల్ రవూఫ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీం అప్పు, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్ లాల,ఈద్గా కమిటీ చైర్మన్ యూసుఫ్ ఖాన్,పట్టణప్రముఖులు,ముస్లింసోదరులుతధితరులు పాల్గొన్నారు.
తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులుబందోబస్తునిర్వహించారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**కామేపల్లి జనసముద్రం న్యూస్.జూన్.08:**

మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామారావు గారి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశం లో బీజేపీ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్ బాగం రంగారావు గారు జిల్లా నాయకులు పొలూరి రామచంద్రయ్య గారు రేవాళ్ల నాగరాజు గారు తదితరులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూరు గూర్చి మాట్లాడుతూ పాకిస్తాన్ వాళ్ళు మన దేశ మహిళల సిందూరాన్ని నుదిటన తుడిస్తే మోడీ గారి అధ్యక్షతన నిర్వహించిన యుద్ధం లో మన ఆర్మీ మహిళల చేత పాకిస్తాన్ ఉగ్రవాదులను తుదముట్టించారు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరికీ ఒక్కొక్క మొక్కను వేసి అమ్మను ఎలా కాపడుకుంటామో భూమిలో వేసిన మొక్కలను అలాగే కాపాడాలి ఈ మొక్కల కార్యక్రమం దేశం మొత్తం జరిగేలా చూడాలని మోడీ తెలియజేశారు అలాగే మన తెలంగాణ రాష్టం లో రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడి 16 నెలలు అయింది కానీ గ్రామపంచయతీ లో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదు రాత్రి పుట లైట్లు వెలగడం లేదు మండలం లో కొత్త రోడ్లు రావడం లేదు ఉన్న రోడ్లను మరమ్మతులు చేయడం లేదు గత ప్రభుత్వం లో గ్రామపంచాయతీ లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇంకా రాలేదు వస్తాయి అన్న నమ్మకం లేదు సీతారామ ప్రాజెక్టు కింద రైతులు భూములు లాక్కున్నారు నష్టపరిహారం చెల్లించాలని లేదా వారి భూములు వారికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ న్ని కామేపల్లి మండల బీజేపీ నేతలు డిమాండ్ చేయడమైనది.



ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి క్రిష్ణ నాయక్, కురాకుల కోటేశ్వరరావు, దుద్దుకురి వెంకటేష్, బదావత్ రాజేష్, కొమ్మినేని భద్రయ్య బాగం వెంకటయ్య, మరియు మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పోచంపల్లి మండలానికి 678 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

పోచంపల్లి పట్టణం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో పోచంపల్లి పట్టణం మరియు మండలానికి చెందిన 678 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..**

- ఇందిరమ్మ పథకంతో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకం ప్రవేశపెట్టిందని.
- అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.
- పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



- గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని పది ఏండ్లు అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇళ్లు కూడా ఇయ్యలేదని అన్నారు అయినా కుడా మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు..



- ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట వేసారని మహిళా సాధికారత లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు..



# గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 8)**
తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ ఆహ్వానం మేరకు వారి అక్క నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్బిఎల్ సిఈవో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వీరితో పాటు సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# భీమారంలో బక్రీద్ వేడుకలు





**జనసముద్రం న్యూస్ భీమారం జూన్ 8:**
భీమారం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగాఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, భీమారం ఎస్సై కె. శ్వేత ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు, వేడుకలలో ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎస్టీ లైజన్ అధికారుల పర్యటన

**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 8:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో శనివారం రోజున సింగరేణి ఎస్టి లైజన్ అధికారుల బృందం పర్యటించింది. జైపూర్ సింగ రేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనకు విచ్చేసిన ఎస్టి లైజన్ అధికారులకు పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ . చిరంజీవి, పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాసులు పూల మొక్కతో స్వాగతం పలికారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఎస్టి చీఫ్ లైసన్ ఆఫీసర్ & జిఎం (ఇల్లందు) వి. కృష్ణయ్య మాట్లాడుతూ రిక్రూమెంట్ ప్రమోషన్ పాలసీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్ ఓ ఆర్) నీ అమలు చేయాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులను ఆదేశించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్









లో ఎస్టీ ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు రోస్టర్ రికార్డులను తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి, జిఎం (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు, ఎస్టి చీఫ్ లైసన్ ఆఫీసర్ & జిఎం) ఇల్లందు వి కృష్ణయ్య, ప్రెసిడెంట్ ఏ .భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి. నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. పంతుల నాయక్, పవర్ ప్లాంట్ ఎస్టి లైసన్ ఆఫీసర్ దేవేందర్ సింగ్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, అజ్మీర మోహన్, మేనేజర్ (ఫారెస్ట్) చంద్రమణి పాల్గొన్నారు

# పుష్కరకాలంగా ట్రస్ట్ బోర్డు, సుమారు4 నాలుగేళ్లుగా ఆస్థాన పురోహితులు లేక కొందరిఇష్టారాజ్యంగా మారుతున్న భద్రాచలం దేవస్థానం

**జనసముద్రం న్యూస్ జూన్ 8**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం:**
భక్త రామదాసు గారిచే నిర్మాణమైదక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం గత పుష్కర కాలం పైగా ధర్మకర్తల మండలి నియామకం జరగకపోవడం వల్ల రాజు లేని రాజ్యంలో కేవలం కొద్ది మంది పెత్తనంతో వారి ఇష్టా రాజ్యంగా దేవాలయ నిర్వహణ జరుగుతున్నది. రామాయణంలో వశిష్టునికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితునికి అంతేప్రాధాన్యతఉన్నది.ఉత్సవాలుఎప్పుడుజరిపించాలోఆస్థానపురోహితులుచెప్పినప్రకారంనిర్వహిస్తుంటారు. భక్త రామదాసు గారి కాలం నుండి జరుగుతున్న ఈ విధానమే నేటికీ నిర్వహించడం జరుగుతోంది. అత్యంతప్రాధాన్యమైనఆస్థాన పండిత (పురోహితులు)



పదవి విరమణ చేసి సుమారు 4 సంవత్సరాలు అవుతోంది. ఎవరి వత్తిడి వల్లనో ఏమోగానీ ఆస్థాన పురోహితుని నియామకం ఇంతవరకు జరగలేదు. భద్రాచలం రామాలయంలో సుప్రభాతానంతరం ఆస్థాన పురోహితులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి వినిపించేపంచాంగ శ్రవణంతో నిత్య పూజా ప్రారంభమవుతాయి. శ్రీరామచంద్రునికి వినిపించేపంచాంగ విశేషాలు గ్రామస్తులు, భక్తులు కూడా ఆలకించి తమ కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. కావున ఆస్థాన పురోహితుణ్ణి వెంటనే నియమించాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు పెద్దలు ముఖ్యమంత్రి స్వర్గీయశ్రీ రోశయ్య గారు ఉన్న సమయంలోరామాలయం ట్రస్ట్ బోర్డు నియమించడం జరిగింది అనంతరం నేటి వరకు ట్రస్ట్ బోర్డు నియామకం జరగకపోవడంవల్ల, రామాలయంలో కొద్దిమంది రహస్య పెత్తందారులు, అధికారుల రాజ్యం నడుస్తోంది. కనీసం ఇప్పటికైనా ఆస్థాన పురోహితుని,ధర్మకర్తలమండలిని వెంటనే నియమించి రామాలయ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నారు

# అభివృద్ధి పథంలో దూసుక పోతున్న చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలో కార్పొరేటర్ సుడిగాలి పర్యటన

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.08)**
జనసముద్రం న్యూస్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ వి.ఎన్ రెడ్డి నగర్ లో అధికారులతో కలిసి శనివారం పర్యటించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు చర్లపల్లి డివిజన్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేపిస్తున్న కార్పొరేటర్ కి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే బొంతు శ్రీదేవి యాదవ్ ని వి.ఎన్.రెడ్డి నగర్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ స్వరూప,కాలనీ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి,ఉప అధ్యక్షులు రంగ రెడ్డి,వీరయ్య,



రామచంద్రయ్య,రాజశేఖరరెడ్డి,రాజేందర్‌రెడ్డి,బాలరాజు, నగేష్,హనుమంత రెడ్డి,అంజి రెడ్డి,లక్ష్మా చారి, సాయి కృష్ణ,కుమార స్వామి,వెంకట సాయి,లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడిని ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ నరేష్ రెడ్డి





**చొప్పదండి(జనసముద్రం న్యూస్) (జూన్ 8)**
చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ క్రాస్ రోడ్ వద్ద బొలెరో వాహనం మరియు ద్విచక్ర వాహనంకి నిన్నటి రోజున సాయంత్రం 7గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆర్నకొండకిచెందిన ముద్దసాని సంపత్ అనే యువకడు, వెంటనే చికిత్స నిమిత్తం పోలీసు వాహనంలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి గాయపడిన యువకుడిని ప్రతిమ హాస్పిటల్ కి తరలించారు.

# గొడుగు లింగయ్య మృతి బాధాకరం:-సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూము బుచ్చిరెడ్డి

**జనసముద్రం న్యూస్ జూన్ 08: డిండి :**
నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి)డిండి మండలంలోని ఖానాపూర్ సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి గొడుగు లింగయ్య మృతి బాధాకరమని సిపిఐ జిల్లా నాయకులు తూము బుచ్చిరెడ్డి అన్నారు.శనివారం ఖానాపూర్ గ్రామంలో లింగయ్య మృతదేహాన్ని సందర్శించి,ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,లింగయ్య మృతికి ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు.నివాళులర్పించిన వారిలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి మైనుద్దీన్,గ్రామ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజయేందర్ రెడ్డి ,గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,తిప్పర్తి రామ్



రెడ్డి,పెద్ద జంగయ్య, వేముల శ్రీను,తాటికొండ శ్రీను, తాటికొండ జమ్ములు, మాడుగుల శీను,అంజయ్య, నారయ్య,తదితర సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీ సహజం









**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 8:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో డీజీఎం (పర్సనల్) గా విధులు నిర్వహిస్తున్న అజ్మీర తుకారం , సింగరేణి అంతర్గత బదిలీలలో భాగంగా ఇల్లందు ఏరియా డీజిఎం (పర్సనల్) బదిలీ అయిన సందర్భంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు ఉద్యోగులు శనివారం రోజున ఘనంగా సన్మానించారు, తోటి అధికారులు అజ్మీర తుకారం తో కలిసి పని చేసిన అనుభవాలను, అజ్మీర తుకారం జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ కు సింగరేణి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఈ డి సి హెచ్ చిరంజీవి, జనరల్ మేనేజర్ కే. శ్రీనివాసులు, జె ఎన్ సింగ్, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాగూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు

# డిండిలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు



**జనసముద్రం న్యూస్ జూన్ 08: డిండి :-**
నల్గొండ జిల్లా(గుండ్లపల్లి)డిండి మండలంలోని ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులు పట్టణలోని ఈద్గా ఎ ఖాద్రియాలొ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మత ప్రార్థనలు చేసి బక్రీద్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. మత గురువు హిమాంసాబ్ నాజూరుల్ హక్ బక్రీద్ పండుగకి సంబంధించి నమాజ్ చదివి వినిపించడం జరిగింది. పెద్దలు,పిల్లలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బక్రీద్ (ఈదుల్ ఫితర్ )గురించి క్లుప్తంగా వివరించడంతో సహా (ఈదుల్ ఫితర్ ) అద్భుతంగా భావించాలని అన్నారు.
డిండి పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్
ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ,ముస్లింలు కలిసిమెలిసి సోదరభావంతో సమానత్వం,సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా బక్రీద్ వేడుకలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఖాద్రీయ మజీద్ ఇమామ్ నజ్రూలుల్ హక్,మైనారిటీ పెద్దలు అబ్దుల్ రజాక్,డిండి మరియు పరిసర గ్రామాల ముస్లిం మైనారిటీ పెద్దలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ రెడ్డి





**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూన్ 8: :**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో చొప్పదండి ఎస్ఐగా నరేష్ రెడ్డి శనివారం నాడు బాధ్యతలను చేపట్టారు. నూతనంగా చొప్పదండి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ..
చొప్పదండిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తానని తెలిపారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం ప్రతి అక్షరం జనం కోసం న్యూస్
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram